Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, అక్టోబరు 12, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అమెరికాలో కాల్పుల కలకలం.. ఆరుగురు దుర్మరణం




వాషింగ్టన్: అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. మిసిసిప్పీ రాష్ట్రంలోని ఓ పాఠశాల సమీపంలో విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 12మందికిపైగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. శుక్రవారం రాత్రి మిస్సిస్సిప్పి రాష్ట్రం లేలాండ్ నగరంలో అర్ధరాత్రి ఫుట్‌బాల్ ఆట ముగిసిన తర్వాత 18ఏళ్ల బాలుడు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆరుగురు మరణించగా, 12 మంది గాయపడ్డారని బీబీసీ నివేదించింది. శుక్రవారం రాత్రి రద్దీగా ఉండే సమయంలో లేలాండ్ ప్రధాన వీధిలో కాల్పులు జరిగాయని నగర మేయర్ మేయర్ జాన్ లీ తెలిపారు.




# కోటాపై ముందుకే!

- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం
- హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఉన్నత న్యాయస్థానం తీర్పు క్షుణ్ణంగా పరిశీలన
- సీఎం రేవంత్, మంత్రులు, న్యాయ నిపుణుల విస్తృత చర్చలు
- రేపు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయం
- రిజర్వేషన్లపై కసరత్తు సహా అన్ని విషయాలు వివరించాలన్న సీఎం
- త్వరలో జరిగే కేబినెట్ భేటీ ఎజెండాలో బీసీ రిజర్వేషన్లు

**సుప్రీంలో ఎలాంటి తీర్పు వస్తే ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించే చాన్స్**

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలకు సంబంధించిన జీవోలు 9, 41, 42లను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న ఈ అంశంపై సోమవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటి షన్ వేయనుంది. హైకోర్టు తీర్పు దరిమిలా తదుపరి కార్యాచరణపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రులు, న్యాయ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్ని కోణాల్లో చర్చించాక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు అధికారవర్గాల సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ దేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కేలా చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి.

**అన్నీ క్షుణ్ణంగా పరిశీలించాకే..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ ఇచ్చిన జీవో నంబర్ 9తో పాటు దాని ఆధారంగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో

(మిగతా 2వ పేజీలో)



## అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్

**సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్ : ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ కోసం సవరించిన సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీని వేగవంతం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను

(మిగతా 2వ పేజీలో)

## టీ స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్‌గా ఉండాలి: సీఎం రేవంత్



హైదరాబాద్: టీ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఈరోజు(శనివారం, అక్టోబర్ 11వ తేదీ) ఐసీసీలో ఏఐ హబ్ టీ సక??్వర్‌పై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రి శ్రీధర్‌బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటి సెక్రటరీ భవేష్ మిశ్రా , ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో భవనాలను పరిశీలించాలి. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏఐ హబ్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలిలిఅని సూచించారు.

## గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కోయంబత్తూరులో యువ ఇంజనీర్లను ఉద్దేశించి ప్రసంగం
- 'నేషనల్ స్టూడెంట్ మోటార్ స్పోర్ట్స్ -2025'ప్రారంభం



హైదరాబాద్: హైదరాబాద్ నగరం త్వర లో దేశ మొబి లిటీ హబ్‌గా అవతరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఫార్ములా ఈ'రేస్ రూ.700 కోట్ల ఆర్థిక కా ర్యకలాపాలను సృష్టించడం ద్వారా అంతర్జాతీ య దృష్టిని ఆకర్షించిందన్నారు. 'ఫార్ములా ఈ' కేవలం ఒక క్రీడా కార్య క్రమం కాదని, ఆవిష్కర ణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికత కు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగుపెట్టేందుకు ఒక ప్రతీకగా నిలిచిందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో

(మిగతా 2వ పేజీలో)



**డిజిటల్ యుగంలో బాలికల భద్రతకు ప్రమాదం**

భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఆందోళన

ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, డీప్‌ఫేక్ వీడియోల వంటి సమస్యల ప్రస్తావన



**ఆమె అలా అనేసి ఉండొచ్చు..**

నోబెల్ దక్కకపోవడంపై స్పందించిన ట్రంప్



**వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు**

టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం

'ఫార్మసీ ఆఫ్ వర్సస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం

- మన భాగస్వామ్యం మరింత బలపడాలి
- అమెరికా రాయబారిగా నియమితుడైన సెర్గియో గోర్ ఆకాంక్ష
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ



న్యూఢిల్లీ: భారత్‌తో సంబంధాలకు అమెరికా అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సెర్గియో గోర్ చెప్పారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలపడాలన్నదే తమ ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నిమితుడైన

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణలో 4 రోజుల పాటు వర్షాలు

- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లో వర్షం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం





**జేఏసీగా బీసీలు!**

నేడు హైదరాబాద్‌లో కీలక సమావేశం

పాల్గొననున్న బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు, మేధావులు

# కోటాపై ముందుకే!

రిజర్వేషన్ల ఖరారుపై పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోలు 41, 42ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9 నుంచి అయిదు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) జారీ చేసిన నోటిఫికేషన్ కూడా రద్దయిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలోనే హైకోర్టు విధించిన స్టే ఎత్తివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే సుప్రీంను ఆశ్రయించాలనే నిర్ణయానికి వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

**16న కేబినెట్‌లో చర్చ..**

ఈ నెల 16వ తేదీన కేబినెట్ భేటీ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాధాన్యత అంశాలు, ఏపీ చేపడుతున్న 'బనకచర్ల', ఆలమట్టి ఎత్తు పెంపు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉంది. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లిన తర్వాత ఎలాంటి తీర్పు వెలువడితే ఏ విధంగా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ జీవోలు, స్థానిక ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ శాఖల మంత్రులు కూడా ఆయా అంశాలపై తమ అభిప్రాయాలను ఇప్పటికే వెల్లడించారు. మొత్తం 50 శాతం రిజర్వేషన్లతో ఈ ఎన్నికలు నిర్వహించుకోవచ్చునని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రత్యేక జీవో ద్వారా బీసీలకు అదనంగా కేటాయించిన 17 శాతం రిజర్వేషన్లను ఆన్ రిజర్వ్‌డ్ (జనరల్)గా పరిగణించి, పెంచిన రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని సూచించింది. ఈ నేపథ్యంలో..బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు సంబంధించి చేసిన కసరత్తు, ఆ దిశలో కొన్ని నెలలుగా సాగించిన కృషిని తుదకంటా కొనసాగించాలనే నిశ్చితాభిప్రాయానికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చినట్టు సమాచారం. తద్వారా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అంటున్నారు.

**సుప్రీంలో సమర్థ వాదనలు వినిపించాలి**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజర్వేషన్ల కోసం బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే, ఏకసభ్య కమిషన్ ఏర్పాటు, ఎంపిరికల్ డేటా విశ్లేషణ అనంతర నివేదికల ఆధారంగా శాసనసభలో బిల్లులు ఆమోదం, వాటిని గవర్నర్ ఆమోదం కోసం పంపించిన తీరును సుప్రీంకోర్టుకు సవివరంగా తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను, న్యాయ నిపుణులను కోరినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలన్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు, స్థానిక సంస్థల్లో 50 శాతం పరిమితికి మించి రిజర్వేషన్ల అమలుకు మొదట ఆర్డినెన్స్ ఆ తర్వాత బిల్లుల ఆమోదం వంటి కీలక అంశాలలో జరుగుతున్న జాప్యాన్ని కూడా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావాలని, రిజర్వేషన్లకు సంబంధించిన ట్రిపుల్ టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించిన విషయం వివరించాలని నిర్ణయించారు. అసెంబ్లీలో బిల్లులకు అన్ని రాజకీయ పార్టీలు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయన్న విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని భావిస్తున్నారు. రాష్ట్రపతి, గవర్నర్‌ల వద్ద 90 రోజుల పరిమితికి మించి బిల్లులు పెండింగ్‌లో ఉంటే అవి ఆమోదం పొందినట్టుగానే భావించాల్సి ఉంటుందని గతంలో సుప్రీంకోర్టు.. తమిళనాడు ప్రభుత్వం విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను గురించి ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. లక్షల మందికి పైగా ఉద్యోగులతో చేసిన సర్వే వివరాలను సుప్రీంకోర్టు ముందుంచాలని నిర్ణయించినట్లు సమాచారం.



# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీగా బీసీలు!

## నేడు హైదరాబాద్‌లో కీలక సమావేశం

## పాల్గొననున్న బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు, మేధావులు

హైదరాబాద్: రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంలో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి జేఏసీ ఏర్పాటు డిమాండ్ విన్పిస్తోంది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓపై హైకోర్టు స్టే ఇవ్వడం, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు బ్రేక్ పడడం లాంటి పరిణామాలను బీసీలు జీర్ణించుకోలేక పోతున్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో చేతికి అందివచ్చిన అవకాశాన్ని. .తాజా పరిణామాలు లాగేసుకున్నట్టు చేశాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని బీసీ వర్గాలు నిర్ణయించాయి.

**భవిష్యత్ కార్యాచరణపై చర్చ**

శనివారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన బీసీ కుల సంఘాల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఆదివారం కాచిగూడ లో రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని అత్యవసరంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొనను న్నట్లు సమాచారం. ఈ సమావేశం అనంతరం తెలంగాణ వెనుకబడిన తరగతుల ఐక్య కార్యాచ రణ సమితిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్ర బంద్‌కు కృష్ణయ్య పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 30 బీసీ అనుబంధ సంఘాలు ఈ బంద్‌లో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు.

# అక్టోబర్ చివరినాటికి 'ప్రాణహిత' కొత్త డీపీఆర్



ఆదేశించారు. నీటిపారుదల శాఖపై సచివాలయంలో మంత్రి శనివారం సమీక్షించా రు. ఇటీవల తుమ్మిడిహెట్టి, సుందిళ్లను సందర్శించిన అధికారులు సమర్పించిన క్షేత్ర పరిశీలనల నివేదికలను పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గతంలో నిర్మించిన ప్రధాన కాలువ, ఇతర నిర్మాణాలు చాలావరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని, స్వల్ప మరమ్మతుల తర్వాత ఉపయోగించుకోవచ్చని అధికారులు వివరించారు. 71 కి.మీ.లు విస్త రించి ఉన్న ప్రధాన కాలువ నెట్‌వర్క్ ఉపయోగించదగిన స్థితిలో ఉందని, రెండు ప్రధాన అక్విడక్ట్‌లు 70 శాతం పూర్తయ్యాయని అధికారులు నివేదించారు. తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మించి అక్కడి నుంచి సుందిళ్ల బరాజ్ వరకు నీటిని గ్రావిటీతో తరలించొచ్చని ఇంజనీర్లు చేసిన సూచనను ఆయన స్వాగతించారు. దీనితో కొత్త పంప్‌హౌస్ నిర్మించి బహుళ దశల్లో లిఫ్టింగ్ చేయాల్సిన అవసరం ఉండదని అధికారులు వివరించారు. సుందిళ్ల బరాజ్ నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని లిఫ్ట్ చేసుకోవచ్చని అధికారులు మంత్రికి తెలియజేశారు. తుమ్మిడిహెట్టి నుంచి 71 కి.మీ. ప్రధాన కాల్వలో 45 కి.మీ. కాల్వ తవ్వకం పూర్తయిందని, ఇతర పనులూ పాక్షికంగా పూర్తయ్యాయని క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించినట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలపై సమగ్ర ప్రతిపాదనలు సమర్పిస్తే నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. వచ్చే వారం మళ్లీ సమీక్షిస్తానని, అక్టోబర్ చివరి నాటికి సవరించిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

**ప్రాజెక్టుల స్థలాల్లో సౌర ప్లాంట్లు**

సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన సాగునీటి ప్రాజెక్టుల భూములను గుర్తించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఉత్పత్తి చేసే విద్యుత్‌ను సాగునీటి పథకాలు, పంపింగ్ స్టేషన్ల నిర్వహణకు ఉపయోగిస్తే పెద్ద మొత్తంలో విద్యుత్ చార్జీలను ఆదా చేయొచ్చని చెప్పారు.

**ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరు**

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే బద్నాం చేస్తున్నాడని, తమ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుకు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు పూర్తిగా వ్యతిరేకమని మంత్రి ఉత్త మ్ స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు. గోదావరి, కృష్ణాజలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పునరుద్ఘాటించారు.

**ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు**

ధాన్యం దిగుబడిలో తెలంగాణ అరుదైన రికార్డు నమోదు చేసుకోనుందని మంత్రి ఎన్.ఉత్తమ్ చెప్పారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా కోటీ 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్లపై శనివారం సాయంత్రం భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, అందులో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లా కేంద్రాలలో ఇప్పటికే 1,205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఈనెల 16న హైదరాబాద్‌లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు నీటిని ఎత్తిపోయకుండా, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు వాడకున్నా, తెలంగాణ వరిసాగులో రికార్డు సృష్టించిందన్నారు. నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి మాతృవియోగం జరగ్గా.. ఆయనను పరామర్శించేందుకు మంత్రి ఉత్తమ్ శనివారం హనుమకొండకు వచ్చారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి మీడియాతో మాట్లాడారు.

# గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్

శనివారం జరిగిన 10వ 'ఎఫ్ఎంఎస్ఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు -2025'కు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

**యువత రేసు కారులా దూసుకెళ్లాలి..**

'మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదు, అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసు కోవడం. జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలి. అవకాశాల కోసం ఎదురు చూడకుండా వాటిని మీరే సృష్టించుకోవాలి. పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు'అని కేటీఆర్ ఉద్బోధించారు. రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదనే సందేహాలను పటాపంచలు చేస్తూ తెలంగాణ సాకారమై, 11 ఏళ్లలో దేశానికి ఆదర్శంగా నిలిచింది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం

సెర్గియో గోర్ శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా సంతకం చేసిన చిత్రపటాన్ని మోదీకి బహూకరించారు. రక్షణ, వ్యాపారం, వాణిజ్యం, అరుదైన ఖనిజాలు వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై మోదీ, సెర్గియో చర్చించారు. ఆరు రోజుల పర్యటన నిమిత్తం సెర్గియో శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. తొలుత భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మోదీని కలుసుకున్నారు. సెర్గియోతో మా ట్లాడడం సంతోషంగా ఉందంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. అమెరికా రాయబారిగా ఆయన నేతృత్వంలో భారత్%-%అమెరికా సమగ్ర వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రధాని నరేంద్ర మో దీ గొప్ప నాయకుడు, మంచి మిత్రుడు అంటూ డొ నాల్డ్ ట్రంప్ తరచుగా ప్రశంసిస్తుంటారని సెర్గియో గోర్ గుర్తుచేశారు. మోదీతో కీలక అంశాలపై చర్చించానని తెలిపారు. వరుస భేటీల అనంతరం ఆయన మీడియా మాట్లాడారు. రక్షణ, వాణిజ్యం, టెక్నాలజీ, ఖనిజాలు సహా ద్వైపాక్షిక వ్యవహారాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో భారత్%-%అమెరికాలు మరింత సన్నిహితంగా మారడం ఖాయమని అన్నారు. ఇరుదేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు.

## డిజిటల్ యుగంలో బాలికల భద్రతకు ప్రమాదం

### భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ ఆందోళన

న్యూఢిల్లీ: డిజిటల్ యుగంలో బాలికల భద్రత ప్రమాదంలో పడే పరిస్థితులు తలెత్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్ శనివారం ఆందోళన వెలిబుచ్చారు. ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, డీప్‌ఫేక్ వీడియోలు, వ్యక్తిగత డేటా దుర్వినియోగం వంటి సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వీటి నియంత్రణకు ప్రత్యేక చట్టాల రూపకల్పన అవశ్యమని ఉద్ఘాటించారు. అలాగే విచారణా సంస్థలు, విధాన నిర్ణేతలకు ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌లో బాలికల రక్షణకు ప్రధాన ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. యూనిసెఫ్ ఇండియాతో కలిసి జువెనైల్ జస్టిస్ కమిటీ (జేజేసీ) ఆధ్వర్యంలో 'భారతదేశంలో బాలిక రక్షణ%-% సురక్షిత, ప్రోత్సాహక వాతావరణం' అనే అంశంపై ఇక్కడ జాతీయ వార్షిక భాగస్వామ్య సదస్సు జరిగింది.

## తెలంగాణలో 4 రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో... సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ఆమె అలా అనేసి ఉండొచ్చు..

### నోబెల్ దక్కకపోవడంపై స్పందించిన ట్రంప్

నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడోకు ఆ గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. అయితే ఆమెకు గతంలో తాను పలు సందర్భాల్లో సహాయం చేశానని ట్రంప్ అన్నారు. అలాగే, తన నాయకత్వంలో ఏడు యుద్ధాలను ముగించానని.. అందుకోసమైనా తనకు నోబెల్ రావాల్సిందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి ఇవాళ నాకు ఫోన్ చేశారు. మీ గౌరవార్థమే నేను ఈ బహుమతిని అందుకున్నానని, మీరు దీనికి అన్నివిధాల అర్హులు అని ఆమె నాతో అన్నారు. అప్పుడు.. అలాగైతే నాకే ఇవ్వండి అని మాత్రం నేను అనలేదు. కానీ, ఆమె అలా అనేసి ఉండొచ్చు.. అంటూ సరదా వ్యాఖ్యలు చేయడంతో అక్కడ నవ్వులు పూశాయి. మరియా కొరీనా మచాడోకు గతంలో ఎన్నోసార్లు నా సాయం అందుకుంది. వెనిజులా సంక్షోభ సమయంలో ఎంతో సహాయం చేశా. ఏదైతేనేం లక్షల మందిని రక్షించా.. అందుకు సంతోషంగా ఉంది" అని ట్రంప్ వైట్‌హౌజ్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ వస్తుందని చెప్పారు. కానీ అది పెద్ద వ్యవహారం. అయినా నేను ఏడు యుద్ధాలు ఆపాను. అందుకోసమైనా తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చి ఉండాల్సిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. మచాడో తన నోబెల్ బహుమతిని వెనిజులా ప్రజలకు, ట్రంప్‌కు అంకితం ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనిజులా ప్రజల బాధలకు, అలాగే మా ఉద్యమానికి ట్రంప్ ఇచ్చిన కీలక మద్దతుకు ఈ బహుమతిని అంకితం చేస్తున్నాను అంటూ ఎక్స్ ఖాతాలో ఆమె ఓ కృతజ్ఞత పోస్ట్ ఉంచారు. అయితే.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై వైట్ హౌస్ భగ్గుమంది . నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ప్రాధాన్యంగా చూసింది అని విమర్శించింది. ఈ మేరకు వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ మానవతావాది. ఆయనకు మంచి హృదయం ఉంది. కానీ, నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుందని ఇది నిరూపించింది. అయినా కూడా ట్రంప్ శాంతి ఒప్పందాలు చేయడం, యుద్ధాలను ముగించడం, ప్రాణాలను రక్షించడం ఆపబోరు అని పేర్కొన్నారు.





## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శించుటకు మొదటగా గౌరవ వందనం చేసిన పోలీసులు.పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన సీపీ సుదీర్ బాబు,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆలయ ఈఓ రవి నాయక్,తదితరులు. పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.. వేదాశీర్వచనం చేసిన వేద పండితులు.. స్వామి వారి చిత్ర పటం,లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ రవి నాయక్.. తెలంగాణ వారితో పాటు హై కోర్ట్ న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ కె లక్ష్మణ్ ' జస్టిస్ కె శరత్, జస్టిస్ కె సుజన మరియు జస్టిస్ వి రామకృష్ణా రెడ్డి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయ అతిథి గృహం లో వర్చివల్ విధానంలో మంచిర్యాల జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్. పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు,రాచకొండ సిపి సుదీర్ బాబు,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆలయ రవి నాయక్,తదితరులు ఉన్నారు.



## మాజీ మంత్రి తన్నీరుతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.సాగునీటి పారుదల శాఖ మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హరీష్ రావుతో కలిసి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీలు శ్రవణ్ కుమార్,రమణ, ఎమ్మెల్యేలు గోపాల్,సంజయ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.



## ఎంపీ వద్దిరాజును మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటంతో కలిసి సత్కరించిన సంఘం ప్రముఖులు

రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించిన సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులను అందజేశారు.ఎంపీ రవిచంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ పటేల్ తో కలిసి కార్యనిర్వాహక కార్యదర్శి కూర సురేష్ పటేల్,గంభీరావుపేట నాయకుడు ఛత్రపతి శివాజీలకు శనివారం సాయంత్రం గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.



## వీఎంఆర్ కాపు ప్రీమియర్ లీగ్ 2025లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, అక్టోబర్ 11(వాయిస్ టుడే): మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి శ్రీ కృష్ణ క్రికెట్ గ్రౌండ్ లో వీఎంఆర్ కాపు ప్రీమియర్ లీగ్ 2025 క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఏడిద అశోక్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విశిష్ఠ అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా క్రికెట్ ఆర్గనైజింగ్ కమిటీ వారు ప్రేమ కుమార్ ను శాలువాతో సన్మానించారు.అనంతరం ప్రేమ కుమార్ స్వయంగా మైదానంలోకి ప్రవేశించి ఆటగాళ్లతో కలిసి క్రికెట్ ఆడి,యువతకు ఉత్సాహం కలిగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు,ఆళ్ల నరేందర్, నూకల మల్లేశ్వరరావు, పాలంకి రామకృష్ణ,సాయిని మహేష్,కర్రీ లక్ష్మణ్ నాయుడు, గంధం నాని, పి.ప్రసాద్, యాళ్ళ సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు పంపిణీ చేసి వివరించిన టిఆర్ఎస్ నాయకులు..

జూబ్లీహిల్స్, 11 అక్టోబర్ (వాయిస్ టుడే) ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు గడపగడప పెల్లి ప్రచారం నిర్వహించారు. యూసుఫ్ గూడా డివిజన్ వెంకట్గిరి కృష్ణానగర్ ఎల్ఎన్ నగర్ లోని టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల గురించి ప్రజలతో కలిసి వివరించడం జరిగింది.. మరియు కాంగ్రెస్ వాకి కార్డులు ప్రజలకే అందజేశారు..బి ఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి వాసుదేవ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు కొరకు మద్దత్తు ఇవ్వండి: మాగంటి సునీత



జూబ్లీహిల్స్, 11 అక్టోబర్ (వాయిస్ టుడే): వెంగల్ రావు నగర్ డివిజన్ జవహర్ నగర్ లో పర్యటించిన జూబ్లీహిల్స్ బి ఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత బి ఆర్ఎస్ సీనియర్ లీడర్ బాల ప్రకాష్ నివాసనికి విచ్చేసి వారి కి మాదత్తు ఇవ్వాలని కోరారు. . . వారు మాట్లాడుతూ దివంగత మాగంటి గోపీనాథ్ ఉన్నప్పుడు మీరందరూ చాలా సపోర్ట్ చేశారని ఈసారి కూడా ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి ను భారీ మెజారిటీ తో గెలిపియాలని కోరారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దీదీప్య రావు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.



## అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లంకల దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్ 11 అక్టోబర్( వాయిస్ టుడే) : బోరబండ డివిజన్ బంజారా నగర్‌లో నిన్న చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో దాస్ గౌడ్, సతీష్ గౌడ్ నివాసం పూర్తిగా కాలిపోయిన ఘటనను పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “బాధిత కుటుంబానికి మనస్ఫూర్తిగా సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ద్వారా వీరికి సహాయం అందేలా అన్ని విధాలుగా కృషి చేస్తాము, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేష్, తాడూరి శ్రీనివాస్, సురేష్, కృష్ణ, పాల్, శ్రీశైలం, కృష్ణ మోహన, షర్మిల, శ్రీనివాసరెడ్డి, రాజేష్, సోను, భాస్కర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల సంస్థపై, నీటి పారుదల శాఖపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ఇండియన్ ):- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ & శాఖ, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ పౌరసరఫరాల సంస్థ & నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశానికి విచ్చేసిన మంత్రి వర్యులు, ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాలువా కప్పి పువ్వుల బొకే ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ,జిల్లా కలెక్టరేట్ ,తదితర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వరంగల్ ఉర్సుగుట్టకు చెందిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. దీపావళి పర్వదినం సందర్భంగా వరంగల్ ప్రతాప్ నగర్ ఉర్సుగుట్టలో జరిపే నరకాసుర వధ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్ర ను కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్ తదితరులు ఆహ్వానించారు.దీపావళి సందర్భంగా ఈనెల 19వతేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు 58 అడుగుల ఎత్తు గల నరకాసుర విగ్రహాన్ని అత్యంత శక్తివంతమైన బాణాసంచాతో దహనం చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్రకు వారు తెలిపారు.తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన గత 23 ఏండ్లుగా జరుపుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజును కలిసి ఆహ్వానపత్రికను అందజేయగా,ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను కలిసిన వారిలో కమిటీ ప్రముఖులు వనం కుమార్,శెట్టి మోహన్,అన్న కుమారస్వామి,తవుటం నర్సింహా,అవునూరి అయిలేశం,మరుపల్ల శివ,గౌడ రామ్,తౌటం సతీష్,ద్రౌపతి సురేష్ తదితరులు ఉన్నారు.



## ఎంపీ వద్దిరాజుతో కలిసి సర్దార్ పుటం పురుషోత్తమ రావును సత్కరించిన ఎమ్మెల్సీ దాసోజు

ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావును శాలువాతో సత్కరించారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం పురుషోత్తమ రావు కలిసిన సందర్భంగా ఎమ్మెల్సీ శ్రవణ్ శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు ప్రముఖులు బొల్లం లక్ష్మణ్,కూసం శ్రీనివాసులు, జెన్నాయికోడే జగన్మోహన్ ఉన్నారు.



## ఎంపీ వద్దిరాజుకు సత్కారం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం తెలంగాణ డైరీ ఆవిష్కరణ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్ పటేల్, వైస్ ఛైర్మన్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతం సతీష్ పటేల్, మండల అధ్యక్షులు చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా తిరిగి నియమితులైన సందర్భంగా శనివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మున్నూరుకాపు సంఘం తెలంగాణ నూతన సంవత్సరం-2026 డైరీ ప్రచురణ గురించి ఎంపి రవిచంద్ర దృష్టికి తెచ్చారు.ఇందుకు ఎంపీ వద్దిరాజును సహకారం కోరగా,ఆయన సానుకూలంగా స్పందించారు.

## తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షుల నియామకాన్ని ఏఐసీసీ అధిష్టాన ప్రక్రియ చేపట్టింది

### జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

కూకట్‌పల్లి, అక్టోబర్ 11(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షుల నియామకం కోసం ఏఐసీసీ అధిష్టాన వర్గం ప్రక్రియ ప్రారంభించింది. ఈ మేరకు పార్టీ అధినాయకత్వం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా అంజలి నిమ్బల్కర్ ను నియమించింది. అంజలి అధ్యక్షతన శనివారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఆశావహుల నుంచి అంజలి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అభ్యర్థుల సీనియారిటీ, సిన్సియారిటీ నిజాయితీ మేరకు అర్హులైన వారిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా నాయకులతోను ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 12 అక్టోబరు 2025



## శ్రీ మహాకాళి దేవస్థానం 25వ వార్షికోత్సవం అన్నదాన కార్యక్రమంలో ముద్దం తనయుడు మల్లికార్జున్ యాదవ్

కంటోన్మెంట్: అక్టోబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాకాళి దేవస్థానం 25వ వార్షికోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు హోమం నిర్వహించగా, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ తనయుడు మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకీ సేవ ఊరేగింపుగా విశేషంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జనార్ధన్, శివ, రాజు, దానయ్య, శంకర్, సంజీవ, శ్రీనివాస్, అశోక్, నర్సింగ్, విజయ్, పెంటయ్య, సంతోష్, అలాగే ప్రధాన అర్చకుడు కళ్యాణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి 12వ వార్డు ఇందిరమ్మ కాలనీలోని నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ శివనూరి మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గడి శ్రీనివాస్, ఆకుల బాబు, బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, వార్డు ప్రెసిడెంట్లు సగ్గిడి నర్సింగ్ రావు, శ్యామ్, మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, నాయకులు రామ్, రాజేష్, పరశు రామ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## గాగిలాపూర్ సర్వే నెంబర్ 214లో ప్రజలను కలిసి తమ సమస్యల అడిగి తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ సర్వే నెంబర్ 214 లో ప్రజలను కలిసి తమ సమస్యల తెలుసుకున్న రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి , ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక.. దొంగోడి పాలిట కాళిక




జీడిమెట్ల: చోరీకి వచ్చిన దొంగను అడ్డుకోవడమే కాకుండా అతన్ని పట్టుకునేందుకు వెంబడించి తెగువ చూపిందో బాలిక. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లో ఉంటున్న భవాని (13) ఆరో తరగతి చదువుతోంది. గురువారం మధ్యాహ్నం ఓ వ్యక్తి కింది అంతస్తులో ఉన్న ఇంట్లోకి చొరబడ్డాడు. అప్పుడే బయటకు వెళ్తున్న బాలిక గమనించి అతన్ని ప్రశ్నించింది. ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండటంతో అనుమానం వచ్చింది. గట్టిగా అడగడంతో అతడు అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఏ మాత్రం భయపడకుండా సుమారు అరకిలోమీటరు వరకు పరుగెత్తుకుంటూ అతడిని పట్టుకునేందుకు యత్నించింది. అతను దొంగతనం చేసేందుకు వచ్చినట్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు. బాలిక ఆ యువకుడిని పట్టుకునే ప్రయత్నం చేసినట్లు తేలడంతో కాలనీవాసులు బాలిక ధైర్యాన్ని ప్రశంసించారు.

## ఏఐసీసీ నియమించిన జిల్లా అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ స్వాగతం పలికిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11(వాయిస్ టుడే): నూతన డిసిసి అధ్యక్షుల నియామకం కొరకు ఏఐసీసీ నియమించిన జిల్లా అబ్జర్వర్ శ్రీమతి అంజలి నిమ్బల్కర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కి విచ్చేసి మరియు జిల్లా పార్టీ కార్యాలయంలో డిసిసి నియామకం కోసం బయోడేటాను పరిశీలనకు తీసుకొని, జిల్లా ముఖ్య నాయకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని అంజలి నిమ్బల్కర్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పిసిసి ఆర్గనైజర్లు, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పి. విజయ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత్ రావు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. పరమేశ్వర్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ , మలిపెద్ది సుధీర్ రెడ్డి , టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం , టిపిసిసి జనరల్ సెక్రెటరీ పీసరి మైపాల్ రెడ్డి కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల మధ్య పొంచివున్న ఒరిగిన విద్యుత్ స్థంభాన్ని మార్చి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలి



కూకట్ పల్లి, అక్టోబర్ 11(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని ముస్కిపేట్ బస్తీలో గత కొంతకాలంగా విద్యుత్ స్థంభం శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంభం ఒక ప్రక్కకు ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై సంభందిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకున్న పాపను పోలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బస్తివాసులు రాకపోకల సమయంలో ఎప్పుడు ఎవరిపై పడుతుందో అని, ఏదైనా ప్రమాదం జరిగితే విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని అంటున్నారు. ముస్కిపేట్ బస్తీలో బస్తీలో ఉన్న ఇండ్ల మధ్య ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు ప్రజా సమస్యలను గాలికొదిలేసిశారని, వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలకు ఎర్త్ సరఫరా వల్ల చిన్నారులకు సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా స్థంబానికి తోడు కేబుల్, ఇంటర్ నెట్ వైర్లు వేలాడుతుండడంతో పెద్ద గాలి, వర్షం సమయంలో గాలివానకు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానిక ప్రజలు భయం, భయంగా కాలం వెల్లదీస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ అధికారులు, ఏఈ పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న స్థంభాన్ని మార్చి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఏ రంగంలోనైనా సృజనాత్మకతకు ఆదరణ

రాయదుర్గం: సాంకేతికత, ఆటోమొబైల్స్..ఇలా ఏ రంగంలోనైనా సృజనాత్మకతకే ఆదరణ ఉంటుందని సినీ నటుడు సాయిదుర్గా తేజ్ అన్నారు. స్టూడెంట్ ట్రైబ్ సంస్థ ఆధ్వర్యంలో రాయదుర్గం టీ హబ్‌లో శనివారం 'ఫాస్ట్ అండ్ క్యూరియస్–ది జెన్ జెడ్ ఆటో ఎక్స్‌పో–2025' పేరిట వివిధ వాహనాల ప్రదర్శన నిర్వహించారు. దీన్ని ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ది జెన్ జెడ్ ఆటో ఎక్స్‌పో' ద్వారా విద్యార్థులతోపాటు ఆటోమొబైల్‌రంగంలోని అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆలోచనలు పంచుకోవడంతోపాటు ఈ రంగంలోని అవకాశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని చెప్పారు. స్టూడెంట్ ట్రైబ్ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీచరణ్ లక్కరాజు మాట్లాడుతూ.. పరిశ్రమ నిపుణులతో యువతకు ముఖాముఖి నిర్వహించడం, ఆటోమొబైల్ రంగంలోని అవకాశాలు, సృజనాత్మక ఆవిష్కరణలు, నూతన ట్రెండ్స్‌పై అవగాహనకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. 100 కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. జెన్ ఎక్స్ నిర్వాహకుడు అమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచిన పలు ఆధునిక, అరుదైన కార్లు ఆకట్టుకున్నాయి. వింటేజ్ కార్లతోపాటు భారత్‌లోని వేగవంతమైన ఆడి ఆర్ 8 కార్లను సైతం ప్రదర్శించారు.



# అంబేద్కర్ నగర్ బస్తీ అభివృద్ధికి శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ అండ

### మూసాపేట డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి పర్యటన, పలు అభివృద్ధి పనులకు హామీ



కూకట్‌పల్లి, అక్టోబర్ 11(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం మూసాపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో పర్యటించారు. బస్తీ వాసుల ఆహ్వానం మేరకు ఇక్కడ పర్యటించిన ఆయన, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి గారు బస్తీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ మరమ్మతులు చేయించి, పెయింటింగ్ వేయించాలని, అలాగే బస్తీ యువత కోసం జిమ్ సామాగ్రిని ఏర్పాటు చేయించాలని అక్కడికక్కడే తన సిబ్బందిని పురమాయించారు. ఈ అభివృద్ధి పనులన్నింటినీ తన తాతగారి పేరిట స్థాపించిన శేరి రాజీవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్టు శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన బస్తీ ప్రజలకు భరోసా ఇచ్చారు. సతీష్ రెడ్డి ఈ నిర్ణయంతో అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బస్తీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకెల్, మూసాపేట్ సీనియర్ నాయకుడు మహమ్మద్ జున్ను పాషా, లాయర్ రఘుపతి రెడ్డి, అశోక్ ముదిరాజ్, కిట్టు, జెర్రిపాటి రాజు, అల్లాపూర్ మొయిజ్, గుడ్ సెట్ రోడ్ సతీష్, కె. నర్సింగ్ రావు కె. నిఖిల్, బి. శివ, పెరుమాండ్ల టీంకు జె. సాయి కె. సాయి బి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటో డ్రైవర్‌లకు సంవత్సరానికి పన్నేడు వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

## అటో డ్రైవర్‌ల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

## అటో కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే ఎర్పాటు చెయ్యాలి

## గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్,అక్టోబర్ 11 (వాయిస్ టుడే): రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కరీంనగర్ లో అటో కార్మిక సంఘం నాయకుడు కొత్తురి రఘుతో పాటు పలువురు సభ్యులు తెలంగాణ జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి తెలంగాణ జాగృతి కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వకుండా ఎగనామం పెడుతుంది.ఈరోజు ఆటో కార్మికులందరూ ఫ్రీ బస్సు పథకంతో బజారున పడే పరిస్థితి ఏర్పడింది. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఆటో కార్మికులు అనేకమంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.ఇది చాలదు అన్నట్లు రాపిడో పెనుభూతం కూడ వారి జీవితాల్లో మరో కొత్త ఇబ్బందులు తెచ్చి పెడుతుంది.

గతంలో కోవిడ్ సమయంలో ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు అనుభవించారు ఇప్పుడు రాపిడో ద్వారా అంతకంటే ప్రమాదకరమైన పరిస్థితిని వారు ఎదుర్కొంటున్నారు. రాపిడో మరియు ఫ్రీ బస్సుతో ఇబ్బందులు పడుతున్న అటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను త్వరలోనే నెరవేర్చాలి లేని ఎడల అటో డ్రైవర్ పక్షాన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. నిత్యం వేల మందిని తమ గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చడంలో ఆటో డ్రైవర్ అన్నలు కీలక పాత్ర పోషిస్తారు పొద్దున నుండి సాయంత్రం వరకు రోడ్ల మీదనే తమ బతుకుదెరువు కోసం అనేక ఇబ్బందులు పడుతూ రోడ్ల మీద వివిధ వాహనాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పీల్చుకోవడంతో అటో డ్రైవర్లకు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అలాంటి వారందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చే దీపావళి పండుగ వరకు వారికి ఇస్తామని చెప్పిన సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యండి హుసైన్,రమేష్,వెంకటేష్,మహేష్, యండి ఖాజా,జాగృతి నాయకులు గొల్లపల్లి రత్నకర్ యండి రాజీ,గర్షకుర్తి విద్యాసాగర్, కొత్వాల అంజనేయిలు పాల్గొన్నారు.




## కపిల్ కుటీర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

కరీంనగర్,అక్టోబర్ 11 (వాయిస్ టుడే): కరీంనగర్ సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో గల బాలికలతో ఆటలు ఆడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య తిధులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి,సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి ,డిసిపిఓ పర్వీన్,సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా రాజారెడ్డి మాట్లాడుతూ బాలికలు భవిష్యత్తు శక్తి రూపాలన్నారు.బాలికలు లేకుంటే భవిష్యత్తు లేదని,బాలికల సంరక్షణతో భారతదేశం వెలుగుందుతుందని తెలిపారు.బాలికలకు విద్యా ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమని,ఆ దిశగా విద్యలో బాలికలు రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి సి పి యు,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పూదరి శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , సాదినేని రమేష్,నాయిని స్వప్న, సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్,ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్,కృష్ణవేణి,బాల సదన్,సూపరింటెంట్ సంతోషీని,కీర్తి సరస్వతి,ప్రతాప్ పాల్గొన్నారు.

## టెక్స్ టెల్ పార్కులో అగ్ని ప్రమాదం



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం టెక్స్ టెల్ పార్కులోని సుభాష్ టెక్స్ టెల్ ఫ్లవర్ రూమ్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు. తంగళ్ళపల్లి పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఆస్తి నష్టం చాలా జరిగిందని తెలుస్తుంది. ప్రమాదానికి గల కారణాలు, పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



తొర్రూరు, అక్టోబర్ 11 వాయిస్ టుడే : యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు దుబ్బ తండా (బంజారా నగర్)లో మహబూబాబాద్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 7 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు అని, వారు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించగలదని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని,ప్రతీ విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథం అనేది కేవలం విజ్ఞానశాస్త్రానికి పరిమితం కాదని, అది ప్రతి రంగంలోనూ ఆచరణలోకి రావాలని తెలిపారు. అదనపు ఎస్సై శివరామకృష్ణ, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆరిగకూటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు,తప్పుడు ప్రచారాలు, ఆధారంలేని నమ్మకాలను తర్కంతో,విజ్ఞానంతో ఎదుర్కోవడం ప్రతి విద్యావంతుడి బాధ్యత అని అన్నారు.యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని అన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తమ గ్రామంలో ప్రజలతో కలసి శాస్త్రీయ అవగాహన కల్పించాలని, సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం, మరియు శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందుతాయని, ఈ తరహా శిబిరాలు యువతను దేశ సేవకు సిద్ధం చేస్తాయని పేర్కొన్నారు.అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.మాధవి లత, కె.ప్రపుల,రజిని, స్రవంతి, సమత డిగ్రీ కళాశాల పిఓ తండా హరీష్,ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి నాయక్, పోలీసులు భజన్ లాల్, కృష్ణ, జర్నలిస్టు జిలకర రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

## అధ్యక్షులు,కిసాన్ జాగరణ్ పి. సుగుణాకర్ రావు



కరీంనగర్,అక్టోబర్ 11(వాయిస్ టుడే): కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు.కరీంనగర్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామని ఈ కిసాన్ గ్రామీణ మేల తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడినది అని తెలిపారు.ఈసారి కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక,శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట,రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల,రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన,పంట మార్పిడితో వచ్చే లాభాలు,డ్రోన్స్,రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం,డైరీ, గొర్రెల పెంపకం,ఫామ్ ఆయిల్, కూరగాయలు,పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్ మరియు నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర,రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు,విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయున్నాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరేక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి,గంప జగన్, దుర్గం మారుతి,జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం,కూరగాయల తిరుపతి,మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్,నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు,కుమార్,బ్రిడ్జ్ మోహన్ రాథోడ్,భాష బోయిన ప్రదీప్, రైతు నాయకులు పాల్గొన్నారు.



## వర్తమానంలో మన నడవడే, మన భవిష్యత్తు

### వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్

కరీంనగర్,అక్టోబర్ 11(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వర్ధమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అనే అంశంపై వ్యాసరచన మరియు వకృత్వపు పోటీలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఈ రోజు ఏం చేస్తాము,ఎలా జీవిస్తామో దానిపైనే మన రేపటి జీవితం ఆధారపడి ఉంటుంది ఇప్పుడు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివితే మన భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది అని తెలిపారు.కళాశాల ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ అమ్మాయిలు ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ,మంచి పనులు చేస్తూ తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన పి.తేజ శ్రీ , సాత్విక,డి.శ్రీజ,తౌసిక్ పాషాకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్ బి మహేష్ ,ఎన్ శ్రీనివాస్ ఏ సి ఓ బి సంపత్ కుమార్,ఏవో బి. శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



## పదేళ్లు ప్రజలకు డోఖా చేసి.. బాకీ కార్డులు పంచుతారా

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

కరీంనగర్,అక్టోబర్ 11(వాయిస్ టుడే): 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చుతే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బాకీ కార్డులు పంచుతారా అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏఏ హామీలు నెరవేర్చలేదో అవన్నీ కార్డులో పొందు పరిచారు.2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరచి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను డోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలని డోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు.ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల నాయకుల వైఖరి మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య,యనమల మంజుల,ఆమెర్,దండి రవీందర్, తంగెళ్ల కిరణ్,ఆస్తాపురం రమేష్,నెల్లి నరేష్,మేరాజ్,షబానా మహమ్మద్, ముల్కల కవిత,అస్తపురం తిరుమల, జూపాక సుదర్శన్,కీర్తి కుమార్,కొట్టే ప్రభాకర్,మహమ్మద్ భారీ,బషీర్, ఖలీల్, తోట అంజయ్య,నదీమ్ పాల్గొన్నారు.




## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం

కరీంనగర్,అక్టోబర్ 11(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు అదేశానుప్రకారం దేశ వ్యాప్తంగా ఓటు చోరీ హస్తాక్షర సేకరణ కార్యక్రమం గ్రామాలలో మరియు పట్టణాలలో చేపట్టాలని కోరారు.అదేవిధంగా మహిళా కాంగ్రెస్సు బలోపేతం చేయాలని కోరుతూ రాబోవు స్థానిక ఎలక్షన్ లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచిత స్థానం కల్పించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను వాడకూడదని పేపర్ గ్లాస్ బదులుగా గాజు గ్లాస్ లు కాని స్టీల్ గ్లాసులు వాడాలని చెప్పారు.కొన్ని గాజు గ్లాసులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నం రజిత,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పద్మ, సుశీల,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు హసీనా, స్వరూప కరీంనగర్ జిల్లా మహిళా మండల పట్టణ అధ్యక్షులు పుష్పలత, పద్మ,స్వప్న,రాజేశ్వరి,రాధ,రజిత, మల్లిక పాల్గొన్నారు.

## మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు



తొర్రూరు, అక్టోబర్ 11 వాయిస్ టుడే : మేరా యువభారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు మేరా యువభారత్ యూత్ కోఆర్డినేటర్ భానోత్ వీరన్న నాయక్ తెలిపారు. శనివారం ఆయన డివిజన్ కేంద్రంలో మాట్లాడుతూ తొర్రూరు, పెద్ద వంగర, దంతాలపల్లి, మరిపెడ మండలాల బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కి 15 నుంచి 29 సంవత్సరాల యువతి, యువకులు హాజరు కావాలని కోరారు.స్పోర్ట్స్ మీట్లో ఈ స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, షటిల్ (సింగిల్స్) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ట్రోఫీ మెడల్లో అభినందన పత్రాలు అందజేస్తామన్నారు.ఆసక్తి కలిగిన యువతీ, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు ఈనెల 12 13 వ తేదీలలో 9959871432, 9652869215 నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ (నమోదు) చేసుకోవాలని కోరారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

తొర్రూరు, అక్టోబర్ 11 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పిడిజి లయన్ ముచ్చ రాజిరెడ్డి, లయన్ తమ్మెర ఉమా విశ్వేశ్వర రావు, క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పెరుమండ్ల రమేష్ కుమారుడు వర్షిత్ గౌడ్ ల పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.అనంతరం వారి ఆర్థిక సహాకారంతో డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, రోహిత్ హాస్పిటల్ వద్ద అన్నప్రసాద వితరణ, రిక్షా కాలనీలో 20 కుటుంబాలకు చీరలు, టీ షర్టు టవల్స్ పంపిణి, శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సీ కాలేజీ హాస్టల్ లో విద్యార్థినిలకు పరీక్ష ఫ్యాడులు,రూ.6 వేల విలువచేసే 3 సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. గోశాల నిర్మాణానికి రూ.3 వేలు అందించారు. చిట్యాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేసి మొక్కలు నాటారు.వివిధ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిడిజి లు లయన్ డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, లయన్ తమ్మెర విశ్వేశ్వర రావు,ఆర్ సి దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదిరాల నవీన్,క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, పిఆర్సి తమ్మెర వీరభద్రరావు,పాస్ట్ ప్రెసిడెంట్ మున్నూరు కోటయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రమేష్, హాస్టల్ వార్డెన్ మధురిమ,ఉపాధ్యాయ బృందం అశోక్, శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా లయన్ వెంకటేశ్వర్ రావు అవార్డ్ అందుకున్న బిర్లా ఓపెనమైండ్స్ డైరెక్టర్ అండ్ చైర్మన్ వెంకటేశ్వర్ రావు




వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 11 : సామాజికవేత్త లయన్ నడివెల్లి వెంకటేశ్వర్రావుకు ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ 2025 అవార్డు వరిం చింది. విద్యా రంగంలో సేవలందిస్తూ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను ప్రోత్సహించటంలో భాగంగా యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ అనే సంస్థ ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల ప్రతినిదుల ప్రతిభను గుర్తించి అవార్డులను ప్రధానం చేస్తుంది. అందులో భాగంగా 24వ ఎడ్యూ లీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని శనివారం హైదరాబాద్ సోమాజిగూడలోని హెూటల్ పార్క్ హయత్ లో నిర్వహించారు. 2025 సంవత్సరానికి గాను ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్ వరంగల్ నగరంలోని బిర్లా ఓపెన్ మైండ్ పాఠశాల డైరెక్టర్ నడివెల్లి వెంకటేశ్వర్ రావు ను వరించింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్లో జరిగిన ఎడ్యు లీడర్స్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిదులు వెంకటేశ్వర్ రావుకు అవార్డు అందించి అభినందించారు. భారతదేశంలోని ప్రముఖ స్కూల్ లీడర్స్, విద్యా సంస్థల నిర్వహకులను కలిపి భాగస్వామ్యం చేయటం, సాంకేతికతతో కూడిన బోదనా పద్దతులను బదిలీ చేసుకోవటం మెరుగైన శిక్షణను అందించటం కొరకు ఈ సంస్థ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. విద్యా రంగంలో వెంకటేశ్వర్ రావు చేస్తున్న కృషిని, ప్రణాళికకపరమైన కార్యదీక్షను గుర్తించి అవార్డ్ ప్రధానం చేసినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సం ఘం అధ్యక్షులుగా ఉన్న బిర్లా ఓపెన్ మైండ్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావును ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు అభినందించారు. అవార్డు రావటం పట్ల వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.



## తెలంగాణ ప్రజలకు బాకీ పడ్డది బీఆర్ఎస్

**కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కే.కే.మహేందర్ రెడ్డి**

వాయిస్ టుడే బీరాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 11బీ “మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల 50 వేల కోట్ల అప్పులు చేసి, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బాకీ పడ్డదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు.

శనివారం జిల్లా కేంద్రంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉనికిని కోల్పోతున్నామని గమనించిన కల్వకుంట్ల కుటుంబం, బాకీ కార్డుల విడుదల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ కలహాలను కప్పిపుచ్చుకోవడానికే కొత్త కుట్రలు పన్నుతున్నారన్నారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయలేక రాష్ట్ర ప్రజలకు బాకీ పడిందన్నారు. 20 నెలల రేవంత్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు అందుతున్నాయని తెలిపారు. కేటీఆర్ తన అనుచరులతో సిరిసిల్లలో సహజ వనరులను కొల్లగొట్టి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం చెప్పే మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో దోపిడీదారులు, దగాకోరులకు స్థానం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు. వంతడుపుల రాము, బూర యాదగిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసేవరకు పోరాటం ఆగదు

**లబ్ధిదారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**

**దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తున్నాం**



తొర్రూరు, అక్టోబర్ 11 వాయిస్ టుడే : తొర్రూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అధికారులు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకుబ్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో నిర్మించిన 284 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ అనంతరం రెండో విడత డబల్ బెడ్ రూమ్ ల దగ్గర లబ్ధిదారులందరితో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ తోరూర్ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ లు మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచేవరకు పోరాటం ఆగదని, అధికారుల మాట ప్రకారం ఎన్నికల కోడ్ తర్వాత అని హామీ ఇచ్చిన హామీని అధికారులు లబ్ధిదారులకు ఇల్లు పంచి మాట నిలబెట్టుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తయి సరైనటువంటి రక్షణ లేక శిధిలావస్థకు చేరుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు పూర్తయి సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇండ్లు పంచడం లేదని, కాంగ్రెస్ హయాంలోనైనా ఇండ్లు పంపిణీ చేస్తారా లేదో అని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారందరికీ పంచాలని లేనియెడల పోరాటం దశలవారీగా ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు డోనుక దర్గయ్య, జమ్మల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, పంపన శోభ, ఎడ్ల ధర్మయ్య, సాయిలు, వరలక్ష్మి, శ్రీలత, షమీన, అరుణ,అమీనా, గుజ్జ రేణుక, భవాని నాగమణి రాధ, రేవూరి శ్రీను, అఖిల్, బండి వసంత, మంగళపల్లి కృష్ణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## ఏవివి ఉన్నత పాఠశాలలో పేరిణి నాట్య కళ ఉచిత శిక్షణ శిబిరం

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 11 : నగరంలోని ఏవివి ఉన్నత పాఠశాలలో నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ప్రధాన కార్యదర్శి గజ్జెల నవ్యజ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో “పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం-2025” కళాశాల ప్రాంగణంలో ప్రారంబించడం జరిగింది. ఈ నాట్య శిక్షణ కార్యక్రమాన్ని ఏ వి వి హై స్కూల్ ప్రిన్సిపల్ ఏ బుజంధర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పేరిణి నాట్యాచార్యుడు రంజిత్ కుమార్ మా విద్యార్థి అని, అలాగే మా కళాశాల పేద విద్యార్థులకు ఉచితంగా పేరిణి నాట్యంలో శిక్షణ ఇవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. అనంతరం రంజిత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు నటరాజ స్వామికి పూజ చేసి ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు వాసుదేవ్, కె. సునీల్,మరియు పేరిణి నాట్యంలో శిక్షణను అందించే యువ అధ్యాపకులు కుమారి బండారి వైష్ణవి, కుమారి పల్నాటి శ్రీజ, శ్రీ తోడెంగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. 15 రోజుల ఈ శిక్షణ శిబిరంలో 60 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు.



## భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే :రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం. నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దుఃఖంలో మునిగిన తట్టుపల్లి గ్రామం.. కాటిపాముల రాధా లక్ష్మి టీచర్ కన్నుమూత



మహబూబాబాద్/వాయిస్ టుడే అక్టోబర్ 11: మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి విద్యా వెలుగులు నింపిన ఆదర్శ ఉపాధ్యాయురాలు కాటిపాముల రాధా లక్ష్మి టీచర్ శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. తట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని ఆరంభించి, అదే పాఠశాలలో పదవీ విరమణ చేసిన ఆమె గ్రామ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. దశాబ్దాలపాటు గ్రామంలోని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, వేలాది మంది జీవితాలను మారుస్తూ తన జీవితాన్ని విద్య సేవలకు అంకితం చేశారు. తట్టుపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాధా లక్ష్మి టీచర్ మా గ్రామానికి విద్యా మాత అని పేదరికంలో ఉన్న పిల్లలకూ చదువులో వెలుగు చూపించారు. ఆమె దివంగతులు అవ్వడం ఒక చదువుల సరస్వతిని కొల్పయామని కన్నీటి పర్యంతం అయ్యారు. ఆమె బోధనల్లో ప్రేమ, క్రమశిక్షణ, సేవ భావం నిండిపోయి ఉండేదని పూర్వ విద్యార్థులు స్మరించుకుంటున్నారు. ఆమె చూపులో తల్లితనం, మాటల్లో మమకారం, చేతుల్లో ఆశీర్వాదం ఉండేదని వారు అన్నారు. రాధా లక్ష్మి టీచర్ మమ్ములను పోవడంతో తట్టుపల్లి గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామ పాఠశాల ప్రాంగణంలో ఆమె స్మృతులు స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఆమె జ్ఞాపకాలు తట్టుపల్లి గ్రామంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని పూర్వ విద్యార్థి సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, టీపీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి తట్టుపల్లి గ్రామ ప్రజల తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.



## రాష్ట్ర ప్రభుత్వ లేబర్ కార్డులలో అక్రమాలుబీ ఒక్క లేబర్ కార్డుకు 1200 వసూలు చేస్తున్న అక్రమదారులు

**చోద్యం చూస్తున్న స్థానిక కార్మిక శాఖ అధికారులు.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం, ఆరోగ్యంపై బీమా, ప్రమాద బీమా, మరణ బీమా, వారి పిల్లల పెళ్లి ఖర్చులకు, డెలివరీ ఖర్చులకు, వారి భద్రత ప్రయోజనాల కోసం 200 లోపు రూపాయలకు లేబర్ కార్డు ప్రభుత్వం అందజేస్తుంది. 12 నెలల్లో కనీసం 90 రోజులు నిర్మాణరంగం, ఇతర పనులలో (బిల్డర్, కాంట్రాక్టర్ సర్టిఫికెట్) పని నిరుపర పత్రం, తెల్ల రేషన్ కార్డు ఉండే నిరుపేదలకు అందజేసే లేబర్ కార్డులపై అక్రమ దారుల కన్ను పడింది. అసలు కార్మికులతో సంబంధం లేని వ్యక్తులకు అక్రమంగా లేబర్ కార్డు లు మంజూరు జరుగుతుంది. సరైన కార్మికుడికి లేబర్ కార్డు, ప్రభుత్వానికి సంబంధించిన పథకం చేరడం లేదు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధిక భారం పడుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక శాఖ అధికారులు ఇకనైనా స్పందించి అర్హత ఉన్న కార్మికులకు లేబర్ కార్డులు అందజేసి, అక్రమ మార్గంలో లేబర్ కార్డులు పొందిన వారివి రద్దుచేసి, 1200 రూపాయలు తీసుకొని లేబర్ కార్డులు మంజూరు, చేసే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్మిక నాయకులు కోరుతున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందడం లేదు

**ఇసుక లేక పోవడంతో పనులు నడవడం లేదు: జిల్లా కార్మిక నాయకుడు కడారి రాములు**




రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో జిల్లా కార్మిక నాయకులు కడారి రాములు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మొరం, కట్రవుతూ నిత్యం అందక, ఇసుక ,మొరం తరలించే వాహనాలను మైనింగ్ అధికారులు అనుమతుల పేరుతో సీజ్ చేయడం. తో విపరీతమైన ధరలు పెరిగి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మోయలేని పెనుభారంగా ఖర్చులు అయ్యాయని 5 లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేని పరిస్థితి వచ్చిందని, వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎంఆర్ఓ లు ఈ విషయమై తక్షణమే స్పందించి ప్రతి రోజూ ఇసుక, మొరం కు అనుమతులు ఇచ్చి ధరలు పెరగకుండా చూడాలని, 3 నెలలుగా ఇసుక, మొరం లేక కార్మికులు పస్తులు వుండే పరిస్థితి వచ్చిందని, అలాగే లేబర్ అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికులకు పని దొరికేలా చూడాలని అన్నారు. స్థానిక కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు పత్తిని దళారులకు అమ్మ వద్దు

## సీసీఐలో మద్దతు ధరకు అమ్ముకొని ప్రతిఫలం పొందాలి



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 12 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిన నిర్మల జయరాజ్ మాట్లాడుతూ రైతులు తమ పండించిన పత్తిని మధ్యవర్తులకు దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వం సూచించిన సీసీఐ ద్వారా అమ్ముకొని మద్దతు ధర క్వింటాల్కు దాదాపు 81110 రూపాయలకు అమ్ముకొని లాభపడాలని కోహెడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నిర్మల జయరాజ్ తెలిపారు ప్రజలు ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని పత్తి పంట వేసి ఆరుగాలం కష్టపడి పంట పండించాలని దళారుల వలన రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఈ ప్రకటన చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ, పోటీ చేయడానికి కాంగ్రెస్ అభ్యర్థులు లేరు

## జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు.



వాయిస్ టుడేబీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా వ్యతిరేకతను జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ మాట్ల మధు అన్నారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఊత పదము లాగా బిఆర్ ఎస్ నాయకులు పదేళ్లు దోచుకుని తిన్నారని అంటున్నారు. కానీ నిజంగా ఎవరు ఏమి తింటూ నారో, ప్రజలకు బాగా తెలుసునని, స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ముందుకు రావడం లేదని, స్వయంగా కాంగ్రెస్ నాయకులే గుసగుసలాడుతున్నారని, బి ఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ను విమర్శించే అర్హత మీకు లేదు అని అన్నారు. జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం బృందం

## సోషల్ మీడియాను కొంతవరకు మాత్రమే ఉపయోగించాలి



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 12 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఎస్సి బాలికల వసతి గృహంలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది,సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి

## పాఠశాలలో సౌకర్యాలు విద్యార్థి మృతిపై వివరాలు సేకరణ



హుస్నాబాద్, అక్టోబర్ 12 (వాయిస్ టుడే) : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో ని జిల్లాల గడ్డ సమీపంలో కేజీ టు పీజీ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడ%శీ% లింగమూర్తి సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాల మరియు హాస్టల్లోని సౌకర్యాలు మరియు ఈనెల ఏడో తారీఖు రోజు మృతి చెందిన వివేక్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అంతే కాకుండా పిల్లలు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు చేయాలని పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని విద్యా విషయంలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు అంతేకాకుండా ఎనిమిదో తరగతి విద్యార్థి వివేక్ మరణం తల్లిదండ్రులకు మరియు సమాజానికి తీరని లోటు అని వివేక్ మరణం అనుమానాస్పదగా ఉంది కాబట్టి అది పోలీస్ విచారణలో తెలుస్తుందని ఈ ఈ ఘటనలో ఎవరైనా ప్రమేయం ఉంటే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం హాస్టల్లో అభివృద్ధికి మిస్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా ప్రభుత్వం కృషి చేసిందని కాబట్టి ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ పిల్లలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని మరియు పిల్లలు ఏం చేస్తున్నారు ఎవరైనా గొడవ పడుతున్నారా ఇంకా ఎలా ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారు అనే విషయాలను గమనిస్తూ ఉండాలని తెలిపారు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కొంత నిర్లక్ష్యంగా ఉన్నారని వారు తమ చిన్న చిన్న లోపాలను సవరించుకోవాలని తెలియజేశారు వివేక్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున న్యాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరే కిషోర్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నె రాజు మహేందర్ మరియు కాంగ్రెస్ నాయకులు జనగాని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏడు ముక్కలై నేటికి 9 ఏళ్లు పూర్తి

## ఉద్యమాల గడ్డ కరీంనగర్ జిల్లా కావాలంటున్న హుస్నాబాద్ ప్రజానీకం






వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 12 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్లో కలపాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా విజ్ఞాపనలు వినతి పత్రాలు ధర్నాలు రాస్తారో రోకోలు నిర్వహించిన ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు అయితే కాకతీయుల కాలంలో కరీంనగర్ జిల్లాను ఎలగందుల అనే పేరుతో పిలిచేవారు ఆ తదనంతరం నిజాం సర్కార్ కాలంలో కరీముద్దీన్ అనే అధికారి పేరు మీద కరీంనగర్ గా నామకరణం చెందింది ఉమ్మడి కరీంనగర్ జిల్లా దాదాపు 32 మండలాలు నాలుగు రెవెన్యూ డివిజన్ గా ఉండేవి ఉద్యమాలకు ఊపిరిగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉండేది అయితే ఇక్కడ నుండి చాలా నాయకులు మహోన్నతమైన వ్యక్తులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు ఇప్పుడు రాష్ట్ర క్యాబినెట్లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఉన్నారు తెలంగాణలోని ఏ ఉద్యమమైన హుస్నాబాద్ ప్రాంతం నుంచి ప్రారంభమయ్యేది అంతేకాకుండా గతంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సెంటిమెంటుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇక్కడ నుండే ఎన్నికల ప్రచార సభను మొదలుపెట్టేవారు ఇక్కడి నుండి సభ మొదలుపెడితే తనకు విజయం వరిస్తుందని ఆయన గట్టిగా విశ్వసించేవారు అయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉండడం వలన ఈ ప్రాంత ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సురక్షితంగా ఇబ్బంది లేకుండా వెళ్లి పనులు చేయించుకునేవారు కానీ 9 సంవత్సరాల క్రితం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విడగొట్టి కరీంనగర్ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా జగిత్యాల పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు భూపాలపల్లి జిల్లాగా ఏర్పడ్డాయి అయితే జిల్లాల పునర్వ్యవస్థీకరణ పూర్తి అయింది కానీ నియోజకవర్గంలోని కొన్ని మండలాలు కొన్ని జిల్లాల పరిధిలోకి వెళ్లి ఏదైనా పనిచేసుకోవాలనుకుంటే ఎమ్మెల్యే నియోజకవర్గానికి చెందిన వ్యక్తి వివిధ ఆఫీసులు పక్క జిల్లాకు ఉండబడినవి ప్రజలకు తమకు అనుకూలంగా ఉన్న జిల్లాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు ఎన్నికల సమయంలో హామీ ఇస్తున్నారు తప్ప కరీంనగర్ లో కలపడం లేదని ప్రజలు వాపోతున్నారు అయితే హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 7 మండలాలు ఉండగా అందులో అక్కన్నపేట హుస్నాబాద్ కోహెడ మండలాలు సిద్దిపేట జిల్లాలో భీమదేవరపల్లి ఎల్కతుర్తి మండలాలు హనుమకొండ జిల్లాలో మరియు చిగురుమామిడి మండలం నూతన కరీంనగర్ జిల్లాలో ఉండడంతో జిల్లా యొక్క భౌగోళిక వ్యవస్థీకరణ అగమ్య గోచరంగా ఉంది అయితే హుస్నాబాద్ అక్కన్నపేట కోహెడ మండలాలు సిద్దిపేటలో కలవడంతో ఏదైనా పని ఉంటే జిల్లాకు వెళ్లాలంటే ఒక రోజు మొత్తం పడుతుందని అదే ఉమ్మడి జిల్లా కరీంనగర్ ఉన్నప్పుడు తొందరగా వెళ్లి పని చేసుకుని వచ్చే వారం అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు అంతేకాకుండా గత ప్రభుత్వం జిల్లాలను విభజించి పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా చేసి ప్రజలను విడగొట్టిన పాపం మూటగట్టుకుంది కనీసం ఈ ప్రభుత్వం అయినా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతాన్ని కలిపి హుస్నాబాద్ పట్టణ మండల మరియు కోహెడ అక్కన్నపేట ప్రజల చిరకాల వాంఛ ఆయన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలుపుతారని ప్రజల్లో విశ్వాసం గట్టిగా ఉంది ఈ ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ ప్రాంతాన్ని కలుపుతుందో లేదో వేచి చూద్దాం.



# రాష్ట్రపతి అవార్డు గ్రహీత సాయి మణి వర్మకు ఘనంగా సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నమిలికొండ పల్లి గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి వంగ వెల్లి సాయి మణి వర్మ 2022-23 రాష్ట్రపతి అవార్డును అందుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాకు గౌరవం తెచ్చారు. సిఎంఆర్ కాలేజీలో చదువుతున్న సమయంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు ఆయనకు రాష్ట్రపతి అవార్డు కు ఎంపికయ్యారు. సిరిసిల్ల లో కుమ్మరి కులస్తుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శనివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. యువత సేవా భావంతో ముందుకు సాగాలని, సాయి వర్మ జిల్లా గౌరవాన్ని పెంచారని కుమ్మరి సంఘం నాయకులు రాచర్ల వెంకన్న, నరేష్, పలువురు నాయకులు కొనియాడారు.

# హత్య కేసులో నిందితులు అరెస్ట్



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూమి, పెట్రోల్ బంక్ వివాదం కారణంగా సిరిగిరి రమేష్ హత్య చేసిన కేసులో చిర్రం రవి, ఎద్ద%శీ%డి వెంకటేష్, అలా వంశీలను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. 19-09-2025 రాత్రి పెద్దూర్ సబ్ స్టేషన్ సమీపంలో కారు లో సిరిగిరి రమేష్ ను కత్తితో పొడిచి చంపి అనంతరం శవాన్ని వేములవాడ నంది కమాన్ వద్ద వదిలి పారిపోయినట్టు డిఎస్పి శేషాద్రి రెడ్డి తెలిపారు. గతంలో వెంకటేష్, వంశీ రిమాండ్ కు వెళ్ళగా రవిని కూడా రిమాండ్ కు తరలించారు. నిందితుడిని పట్టుకున్న ఎస్సై రామ్మోహన్, సిబ్బందిని అధికారులను అభినందించారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

## బాలికలదే భవిష్యత్తు ..
## ఆకాశమే హద్దుగా ఎదగాలి
## కేజీబీవీ ప్రత్యేక అధికారిణి బండారు ఇందిరా



ముదిగొండ మండలం అక్టోబర్ 12 వాయిస్ టుడే : రాబోయే కాలంలో భవిష్యత్తు మొత్తం ఆడపిల్లలదేనని అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని ఇందిరా అన్నారు.యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక న్యూ లక్ష్మీపురం కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఇందిరా మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించబడుతోందని బాలికలపై జరుగుతున్న హత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్ మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపబడిందని తెలిపారు .ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు అయిన విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం లపై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు తమ పాఠశాలలో చేస్తున్నట్లు ఆమె తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి తమ సంస్థ తరఫున నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల వారి సహాయ సహకారాలతో పనిచేస్తున్నామని తెలిపారు.

బాలివివాహాలను బాలలపై లైంగిక దాడులను బాలల అక్రమ రవాణాను నిరోధించడానికి వారికి రక్షణగా అండగా సంస్థ పనిచేస్తుందని తెలిపారు బాల్యవివాహాలను నిర్వహించే వారిపై ప్రోత్సహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 10982 లేదా పోలీస్ డయల్ 100కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మత పెద్దలు సహాయ సహకారాలతో 2030 కల్లా బాలివివాహాలు లేని ఖమ్మం జిల్లాను చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పూజారి నల్లాన్, చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మరియు ఖాజీ అబ్దుల్లా, పాల్గొని బాల్యవివాహాలను ఏ మతం కూడా ప్రోత్సహించదని కావున ఎవరూ బాల్యవివాహాలు చేసుకోవద్దని తాము కూడా బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ప్రత్యేక అధికారిని ఇందిరాకు మరియు కమిటీ చైర్పర్సన్ కి మత పెద్దల చేతుల మీదుగా శాలువా, బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ సభ్యులు రామదాసు రవిచంద్ర , పూజారి నల్లన్ చక్రవర్తుల కార్తీక్ చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, మసీదు కాజీ అబ్దుల్లా, మల్ల లక్ష్మీ, కేజీబీవీ ఉపాధ్యాయునులు విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు చాగాలి

## ఆర్ఎస్ఎస్ పాలమూరు జిల్లా కార్యవాహ బోగారం సూర్యనారాయణమూర్తి

## మక్తల్‌లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ పథ సంచలన్




మక్తల్ , అక్టోబర్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: నేటి యువత దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన షాహిద్ బగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ కార్యవాహ బోగారం సూర్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు .యువత నేడు అనేక వ్యసనాలకు లోనై ప్రేమ పేరుతో ప్రేమలు విఫలమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని జీవితమంటే ఇది కాదని దేశం కోసం ప్రాణాలర్పించిన బగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రుల కోసం దేశ సంక్షేమం కోసం యువత పనిచేయాలని ఆయన సూచించారు .దేశం కోసం ధర్మం కోసం యువత పనిచేయాలన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం మక్తల్ పట్టణంలో భారీ ఎత్తున ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించారు .అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925లో ఈ దేశం కోసం దేశ ప్రజలను సంఘటితం చేయడం కోసం డాక్టర్ జీ ఆర్ ఎస్ ఎస్ ను స్థాపించిన జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ ఏ మతానికి ఏ వర్గానికి వ్యతిరేకం కాదని ఈ దేశం కోసం పనిచేస్తుందన్నారు. దేశం కోసం పనిచేసే దేశభక్తులు అందరిని ఆర్ఎస్ఎస్ ప్రేమిస్తుంధన్నాను. ముస్లిం లీగ్ వారసులు నేడు దేశంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి వారికి మాత్రమే ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని అన్నారు. ఒకప్పుడు దేశ సంఘటితం కోసం స్థాపించిన ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల పూర్తి చేసుకుందన్నారు. ఈ దేశం కోసం పనిచేస్తున్నారని గుర్తు చేశారు. నేడు కొంతమంది ప్రధాని మోడీ,యూపి సీఎం యోగిని చంపేస్తామంటూ బహిరంగంగా ప్రకటిస్తున్నారని ఆర్ఎస్ఎస్ మోడీ కోసము యోగి కోసమో పనిచేయడం లేదని ఆర్ఎస్ఎస్ హిందూ సంఘటన శక్తి కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని అన్నారు .ఇకనుండి ప్రతి గ్రామంలో సంఘ శాఖ నడిచే విధంగా స్వయం సేవలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .సంఘ శాఖలకు బాలలు పెద్దలు అందరూ వచ్చేవిధంగా స్వయంసేవకులు కృషి చేయాలి అన్నారు. నిత్య శాఖలో కొనసాగినప్పుడే హిందువుల్లో సంఘటితశక్తి నెలకొంటుందన్నారు. అందుకోసం స్వయంసేవకులు పని చేయాలని భోగారం సూర్యనారాయణమూర్తి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గరిడి అనిల్ కుమార్, డాక్టర్ పి.శ్రీరామ్ పాల్గొన్నారు.



## అన్నపూర్ణమ్మకు నూరున్నిసా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

### ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగులు మీరా మరియు కమిటీ ప్రతినిధులు

విజయవాడ రూరల్, వాయిస్ టుడే, అక్టోబర్ 11: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో 47 వ నెల సేవ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీ ప్రతినిధులు అందరి సహకారంతో సెంట్రల్ నియోజకవర్గం చల్లపల్లి బంగళ ప్రాంతానికి చెందిన తాటిపూడి అన్నపూర్ణమ్మకు ఆర్థిక సహాయం అందజేయాలని మన కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ హుస్సేన్ మన దృష్టికి తీసుకురావడం జరిగింది అలాగే తూర్పు నియోజకవర్గం సనత్ నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ జాఫర్ భాషా కుమార్తె సయ్యద్ నురున్నిసా వివాహం సందర్భంగా ఆర్థిక సహాయం చేయమని ఈ సమస్యను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా షేక్ సాజిద్ అలీ మన దృష్టికి తీసుకురావడం జరిగింది వీరి ఇరువురికి ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మరియు కమిటీ ప్రతినిధులు 7వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఒక్కొక్క నెల ఒక్కొక్క నియోజకవర్గం సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు తూర్పు సెంట్రల్ నియోజకవర్గం వారికి సంబంధించిన వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ప్రతినెల చేసే సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న కమిటీ ప్రతినిధులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కళ్ళు కూడా సేవా భావం కలిగినటువంటి వ్యక్తులను కమిటీలో జాయిన్ చేసే బాధ్యత తీసుకోవాలని మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు పేద ముస్లిం మైనార్టీ వర్గాలకు అందజేసే విధంగా మనమందరం సంకల్పించి పనిచేయాలని కమిటీ ప్రతినిధులు అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలేషా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి షేక్ హుస్సేన్ , రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్, అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, నగర ఉపాధ్యక్షులు రఫీ , నగర యూత్ ఉపాధ్యక్షులు షహేన్నా ,64వ డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ హాసన్ అహ్మద్ తదితర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత లోపాలు ఉంటే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 11: (నవాబుపేట) మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం మండల పలు గ్రామాలు పర్యటించారు. బుధవారం భారీ వర్షంల కారణాలవల్ల మండలంలో వరద ముంపునకు గురైన రుద్రారం యన్మన్ గండ్ల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరద ముంపు నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామాల ప్రజలకు కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలోని చౌక ధరల దుకాణాన్ని సందర్శించి దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలించారు. చౌక ధరల దుకాణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని షాప్ డీలర్ కు సూచించారు. అనంతరం మండల పరిధిలోని యన్మనగండ్ల గ్రామంలో బీసీ సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో వసతి పొందుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పరిశీలించారు భోజనంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం.. విద్యార్థినులకు భోజనం వడ్డించేందుకు హాస్టల్ వార్డెన్ బందెమ్మ పై చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.

## "అదియోగి పరమేశ్వరి ఫౌండేషన్" వారి 4వ రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

### ఎంపిక అయిన విద్యార్థినీ, విధ్యార్థులను అభినంధించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.కే.కిరణ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 11: సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ ఛాంబర్ నందు శనివారం నాడు "అదియోగి పరమేశ్వరి ఫౌండేషన్" వారి శనివారం న హైదరబాద్ మణికొండలోని భాష్యం బ్లూమ్ స్కూల్ నందు నిర్వహించబోయే 4వ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ కు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొంది, ఎంపికైన విద్యార్థినీ, విధ్యార్థులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్‌తో పాటు డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ విద్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.




## హుస్నాబాద్‌లో నార్కోటిక్ డాగ్స్‌తో ప్రత్యేక తనిఖీలు

### మత్తు పదార్థాల నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు : ఎస్ఐ లక్ష్మారెడ్డి

హుస్నాబాద్, (వాయిస్ టుడే) అక్టోబర్ 12 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు నార్కోటిక్ డాగ్స్ సహాయంతో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. అక్కన్నపేట రోడ్, గాంధీ రోడ్, కరీంనగర్ రోడ్, ఎల్లమ్మ టెంపుల్ రోడ్ సహా పట్టణంలోని దాబాలు, టీ కొట్టులు, కిరాణా షాపులు, మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు పట్టణంలో డ్రగ్స్, గంజాయి, మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు, పాన్ షాపుల్లో లేదా ఇతర ప్రదేశాల్లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమంగా రవాణా చేసినా లేదా నిల్వ ఉంచినా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రజలు కూడా ఈ యుద్ధంలో భాగస్వాములు కావాలని, గ్రామాల్లో యువకుల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 కు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని కోరారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి రహిత జిల్లా లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకులంలో వైద్య శిబిరం ప్రారంభించిన రాష్ట్ర గురుకుల కార్యదర్శి సైదులు

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 11 వాయిస్ టుడే ప్రతినిధి: మహాత్మా జ్యోతిభాపులే గురుకుల పాఠశాల కళాశాల ప్రాంగణంలొ శనివారం నావ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ వైద్య శిబిరం కి ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు. తన గురువులను తన స్నేహితులను జూనియర్ లను కలిసి వైద్య శిబిరంలో నికి ప్రతి డాక్టర్ ను కలిసి మాట్లాడి ఈ శిబిరంను విజయవంతం కావాలని తెలిపిన మహాత్మా జ్యోతిభాపులే గురుకుల విద్యాలయాల సెక్రటరీ బి. సైదులుఅనంతరం పాఠశాల లోనికి విషయాలు తెలుసుకొని విద్యార్థి ఎదగటానికి కావలిసిన భోధనోపాకరణాలు ద్వారా విద్య అందించాలని ప్రతి ఒక ఉపాధ్యాయులు కష్టపడి పదవ తరగతి విద్యార్థులను రాష్ట్రస్తాయిలొ మన పాఠశాల ఫస్ట్ లొ ఉండాలని ఆర్. సి. ఓ. స్వప్న ను ప్రిన్సిపాల్ రవికుమార్ ను ఆదేశించారు. జూనియర్ కళాశాల విద్యార్థుల తొ కలిసి తీపి గుర్తుకు ఒక ఫోటో దిగిన తర్వాత డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే మీరు తీసుకునే నిర్ణయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సాగర్ క్యాంపస్ లొ ఉన్న డిగ్రీ కళాశాల, నూతన భవనం కట్టే 2సంవత్సరాల వరకు నిడమానూర్ కు ఆ తర్వాత తిరిగి సాగర్ క్యాంపస్ లొ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నావ కన్వినర్ భాస్కర్ రెడ్డి, నావ ఫౌండర్ చిట్ల. చక్రపాణి నావ సెక్రటరీ శివాజీ నావ ట్రెజరర్ చార్టెడ్ అకౌంటెంట్ సైదులు 25వ మెడికల్ క్యాంపు సమన్వయ కర్త కొత్తపల్లి.నితీష్ ఏన్.ఎస్. ఎస్ కాలేజీ కో ఆర్డినేటర్ జన.నాగరాజు ఏన్. సి. సి. ఆఫీసర్ వెంకటేష్ పాఠశాల కళాశాల ఏ. టీ. పి సంతోష్. సరిత, పాఠశాల హెల్త్ సూపర్ వైజర్ ఏ. రజిని పాఠశాల కళాశాలల పి. ఇ. టీ నర్సింహా, పి. డి లు అరుణ జ్యోతి పూర్వ విద్యార్థులు పాఠశాల కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.





## రైతులను రా రాజుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సమస్యలు వెంట వెంటనే పరిష్కరిస్తాం.

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే) అక్టోబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యం, పత్తికి ఎక్కువ ధర ఇస్తామని నమ్మబలికే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కౌలు రైతులకు భరోసా వంటి పథకాలు దేశంలో మరెక్కడా లేవని ఆయన పేర్కొన్నారు. నేటి నుంచే సీసీఐ ఆధ్వర్యంలో మార్కెట్ పరిధిలో ఉన్న రెండు కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు, అంతేకాకుండా కోనరావుపేట పరిధిలో ఉన్న సుద్దాలలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించామని తెలిపారు. ఈ క్రమంలో రైతులు వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అయన సూచించారు. ధాన్యాన్ని ఎండబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో తూనికల తారుమారు, రేట్ల విషయంలో అవకతవకలు జరుగుతే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మహిళా సంఘాలు, ప్యాక్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ 2024%-%25 సంవత్సరానికి కేటాయించిన వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను అయన వివరించారు. వరి ధాన్యం (సాధారణ రకం) రూ.2369, గ్రేడ్%-%ఎ రకం రూ.2389, జొన్నలు (హైబ్రిడ్ రకం) రూ.3699, జొన్నలు (మాల్దండి రకం) రూ.3749, సజ్జలు రూ.2775, రాగులు రూ.4886, మొక్కజొన్నలు రూ.2400, కందులు రూ.8000, పెసర్లు రూ.8768, మినుములు రూ.7800, వేరుశనగ కాయలు రూ.7263, పొద్దుతిరుగుడు రూ.7721, సోయచిక్కుడు రూ.5328, నువ్వులు రూ.9846, వలసలు (గడ్డి నువ్వులు) రూ.9537, పత్తి (మధ్య రకం పింజ) రూ.7710, పత్తి (పొడుగు రకం పింజ) రూ.8110. రైతులకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రత్యేకంగా తెలిపారు.



## చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### అక్టోబర్ 22న హైదరాబాదులో భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎలుగందుల బిక్షపతి మాదిగ.

రాజన్న సిరిసిల్ల జిల్లా(వాయిస్ టుడే) అక్టోబర్ 11 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రం లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎలగందుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, బీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినందుకు ఒర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు, న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు, ఢిల్లీ పోలీస్ యంత్రాంగం వెంటనే అరెస్టు చేసి కుట్ర చేసిన (శక్తులు) వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడికి నిరసనగా జరుగు నిరసన కార్యక్రమాల్లో ప్రజాస్వామ్యా వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వారు, కులమతాలకతీతంగ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, ఎలగందుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, ఆవునూరి లచ్చన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గుడిసె మనోజ్ కుమార్ మాదిగ విహెచ్పిఎస్ మండల కన్వీనర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, సామల ప్రతాప్ మాదిగ, నేదురి బాబు మాదిగ, బొడ్డు బాబు మాదిగ, నేదురి నరసయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు లక్కే మధు మాదిగ, కట్కూరి దినాకర్ మాదిగ, కొట్టెపెల్లి మహేష్ మాదిగ, జింక శ్రీనివాస్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం అట్టడుగు వర్గాల మనోభావాలను దెబ్బ తీసే చర్య : యల్క సోమయ్య గౌడ్

హుజూర్ నగర్, అక్టోబర్ 11: (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం రాష్ట్ర అట్టడుగు వర్గాల మనోభావాలను దెబ్బతీసే చర్య అని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ తెలిపారు. శనివారం హుజూర్నగర్‌లోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ 2వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో సుమారు 62 శాతం బీసీలు ఉన్నప్పటికీ వారిని పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ శాతంలో ఉన్న ఓసీ వర్గాలకు మద్దతుగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ పార్టీలకు బీసీలు, బలహీన వర్గాలు గుణపాఠం చెబుతారని అన్నారు. అనంతరం మార్బుల్ వర్కర్స్ యూనియన్ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా.గుండు వెంకన్న వర్కింగ్ ప్రెసిడెంట్ గా చింతల వీరబాబు ప్రధాన కార్యదర్శి ధారా శ్యామ్ కోశాధికారిగా కత్తి అంజయ్య ఎన్నికయ్యారు.




ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు, మహిళా కన్వీనర్ ములకలపల్లి పద్మ, దొంతగాని లింగయ్య, కొండ ఎల్లయ్య, గుండెపంగు సతీష్, బాల సైదులు, వెంకన్న, నాగరాజు, ఖలీల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి బోనస్ బొనాంజా

కొత్తగూడెం సింగరేణి: దసరా పండుగ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు, కార్మికులందరికీ లాభాల్లో వాటా అందింది. హిందూ కార్మికులు పండుగ ముందస్తు చెల్లింపులనూ తీసుకున్నారు. దీపావళి సమీపిస్తున్న తరుణంలో బోనస్ అందనుంది. దీపావళి బోనస్ తేదీని యాజమాన్యం ఎప్పుడు ప్రకటిస్తుందోనని ఆశగా ఎదురుచూస్తున్నారు.

### ఒక్కొక్కరికి రూ.1,03,000 చొప్పున..

పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్‌గా పిలిచే పీఎల్ఆర్ బోనస్‌ను దేశంలోని బొగ్గు పరిశ్రమలోని కార్మికులందరికీ చెల్లించనున్నారు. కోలిండియాలోని 2.20 లక్షల మందికి దసరా సందర్భంగా చెల్లిస్తున్నారు. సింగరేణి ఉద్యోగులకు లాభాల్లో వాటాను పంచుతున్నారు. పీఎల్ఆర్ బోనస్‌ను దీపావళి సమయంలో చెల్లిస్తారు. లాభాల్లో వాటా సింగరేణి అధికారులకూ పంచుతుండగా దీపావళి బోనస్‌ను కార్మికులు మాత్రమే పొందుతున్నారు. గడిచిన సంవత్సరం కనీసం వంద హాజర్లు ఉన్న కార్మికులందరికీ దీపావళి బోనస్ అందనుంది. దేశంలోని బొగ్గు పరిశ్రమల కార్మికులందరికీ రూ.1,0,300 చొప్పున చెల్లించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా దసరా పండుగ ముందు కోలిండియా కార్మికులకు చెల్లించారు.

### త్వరలో తేదీ ప్రకటన

గతేడాది రూ.93,750 చొప్పున దీపావళి బోనస్ అందగా.. ఈసారి రూ.1,03,000 చొప్పున చెల్లించేందుకు బొగ్గు సంస్థల యాజమాన్యాలు నిర్ణయించిన విషయం తెలిసిందే. లాభనష్టాలతో సంబంధం లేకుండా 8.33శాతం బోనస్‌ను కార్మికులకు చెల్లించాల్సి ఉంది. సంస్థలు లాభాల్లో ఉన్నప్పుడు మాత్రం అధికమొత్తాన్ని పీఎల్ఆర్ బోనస్‌గా యాజమాన్యాలు చెల్లిస్తున్నాయి. ఈ సంవత్సరం నిర్ణయించిన మొత్తాన్ని సింగరేణిలో ఎప్పుడు చెల్లించేదీ త్వరలో తెలియజేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు.

## రామయ్యకు స్వర్ణ తులసీ దళార్చన

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తలుపులు తెరిచిన తర్వాత అర్చకులు రామయ్యకు సుప్రభాతం పలికి ఆరాధించి స్వర్ణ తులసీ దళాలను స్వామి పాదాల వద్ద ఉంచి మొక్కుకున్నారు. క్షేత్ర విశిష్టతను వైదిక పెద్దలు ప్రవచనం చేసిన తీరుకు భక్తులు తన్మయులయ్యారు. విష్వక్సేనుణ్ని పూజించి పుణ్యాహ వాచనం నిర్వహించి కన్యాదానం చేశారు. కంకణ ధారణ భక్తి భావాలను చాటింది. సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ చూడ ముచ్చటగా సాగింది. మాంగళ్యధారణ తలంబ్రాల వేడుక భక్తుల చేత జైజై నీరాజనాలు అందుకుంది. దర్బారు సేవ భక్తిశ్రద్ధలను పెంచింది. ఆదివారం అభిషేకంతో పాటు బంగారు పుష్పార్చన ఉంటుందని ఆలయ వైదిక పెద్దలు తెలిపారు.



దర్శించుకున్న దర్శకుడు దశరథ్: భద్రాచలం రాములవారిని ప్రముఖ సినీ దర్శకుడు దశరథ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది సాదర స్వాగతం పలకగా వైదిక పెద్దలు ఆశీర్వచనం అందించారు. ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులతో పాటు ఆంజనేయుణ్ని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మరణించీ.. జీవించె



మోటకొండూరు: ఆ యువకుడు మరణించినా మరికొందరిలో జీవించే ఉన్నాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడి జీవన్మృతుడిగా మారడంతో వైద్యుల సూచన మేరకు కుటుంబీకులు అవయవదానానికి అంగీకారం తెలిపి మరికొందరికి ప్రాణం పోశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన గంధమల్ల లక్ష్మి-రాములు కుమారుడు సైదులు(27) దసరా పండుగ రోజున తెలిసిన వారి వద్దకు వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కంకర కుప్పపై పడటంతో తలకి తీవ్రగాయమైంది. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం రాత్రి పది గంటలకు జీవన్మృతుడిగా ప్రకటించారు. కుటుంబీకులు దుఃఖంలోనూ కిడ్నీలు, లివర్, గుండె, రెండు కార్నియాలు దానం చేశారు. పీఈటీ ఉద్యోగం సాధించాలనే తపనతో సైదులు డీఎస్సీ పరీక్షకు సన్నద్ధమవుతుండగా అంతలోనే కన్నుమూయడం గ్రామస్థులను కలచివేసింది.



## కక్షిదారులకు సత్వర సేవలు

నల్గొండ, భువనగిరి గంజ్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్‌సింగ్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం అత్యద్భుతమని, నిర్వహణ అభినందనీయమని పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని మాసుకుంట వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కోర్టు నూతన భవన సముదాయ నిర్మాణానికి చేరుకున్న అనంతరం సర్వమతాల ప్రార్థనలతో భూమి పూజ, శంకుస్థాపన నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వేదిక వద్దకు చేరుకున్న సీజేకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జ్యోతిని వెలిగించిన అనంతరం కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి సీజే మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్‌కు అత్యంత దగ్గరగా ఉండే ముఖ్యమైన ప్రాంతమని, ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ మాట్లాడుతూ.. నూతన కోర్టు భవనం త్వరితగతిన అందుబాటులోకి వస్తే కక్షిదారులకు సత్వర న్యాయ సేవలు చేరువవుతాయని తెలిపారు. జిల్లాలో 22,385 కేసులుండగా.. ఇందులో సివిల్ 9,131, క్రిమినల్ 13,254 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కేసుల పెండెన్సీ తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. కోర్టు నిర్మాణం పూర్తి చేసేందుకు న్యాయవాదుల పాత్ర ఎక్కువగా ఉంటుందని, నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టుకు సమాచారం అందించాలని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన మాట్లాడుతూ.. తాను ఈ జిల్లా వాసినని, అత్యాధునిక కోర్టు నిర్మాణంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# కాంగ్రెస్‌లో పదవుల పందేరం

ఖమ్మం: ఖమ్మం కమాన్‌బజార్: అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల కోలాహలం మొదలైంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులతోపాటు ఖమ్మం, కొత్తగూడెం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకానికి పార్టీ పూనుకుంది. త్వరలో గ్రామపంచాయతీ, ప్రాదేశిక, కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా పదవుల నియామకం చర్చనీయాంశమైంది.



### నగరానికి ఏఐసీసీ పరిశీలకుడి రాక

ఖమ్మం డీసీసీ, నగర అధ్యక్ష పదవుల భర్తీకి ఏఐసీసీ పరిశీలకుడిగా తమిళనాడుకు చెందిన మహేంద్రన్ నియమితులయ్యారు. పీసీసీ సమన్వయకర్తలు పి.శ్రవణ్‌కుమార్‌రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, రవళిరెడ్డి, రాజీవ్‌రెడ్డితో కలిసి జిల్లాకు ఆయన శనివారం చేరుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ పాల్గొన్నారు. ఈనెల 18 వరకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని మహేంద్రన్ ప్రకటించారు. దరఖాస్తులతోపాటు ప్రతి బ్లాక్‌స్థాయిలో వెయ్యి మంది నాయకులు, కార్యకర్తలను కలిసి అభిప్రాయాలు సేకరిస్తారు.

### దరఖాస్తుల స్వీకరణ షురూ

పలువురు ఆశావహుల నుంచి ఏఐసీసీ పరిశీలకుడు, సమన్వయకర్తలు దరఖాస్తులు స్వీకరించారు. శనివారం సాయంత్రం వరకు ఖమ్మం డీసీసీ అధ్యక్ష పదవికి పది, ఖమ్మం నగర అధ్యక్ష స్థానానికి నాలుగు దరఖాస్తులు అందాయి. నగర కమిటీ అధ్యక్ష పదవిపై అభిప్రాయ సేకరణకు కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లతో ఆదివారం సమావేశమవుతారు. 13న రఘునాథపాలెం, 14న పాలేరు, 15న సత్తుపల్లి, 16న వైరా, 17న మధిర నియోజకవర్గంలో ఏ, బీ బ్లాకుల సమావేశాలు నిర్వహించనున్నారు. 18న వైద్యులు, న్యాయవాదులు, మేధావులు, ఇతరుల అభిప్రాయాలు తెలుసుకుంటారు. 19న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తుదారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. దరఖాస్తుల్లోంచి ఒక్కో మహిళ, ఎస్సీ నాయకులతో పాటు మరో నాలుగు పేర్లతో కూడిన జాబితాను పరిశీలకుడు మహేంద్రన్ దిల్లీలో ఏఐసీసీకి అందజేస్తారు. అందులో చివరగా రెండు పేర్లు సూచిస్తే.. వారిలో ఒకరు డీసీసీ అధ్యక్షులుగా నియమితులయ్యే ఆస్కారముంది.

### భద్రాద్రి జిల్లాలో..

భద్రాద్రి జిల్లా ఏఐసీసీ పరిశీలకుడిగా కేరళకు చెందిన జాన్ అబ్రహం నియమితులయ్యారు. కొత్తగూడేనికి బుధవారం రానున్నారు. డీసీసీ అధ్యక్షుడు, పార్టీ నేతలతో సమావేశమై ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.సీనియర్ నాయకులు దరఖాస్తు చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

## యువతి అదృశ్యం!



మేడిపల్లి (వాయిస్ టుడే న్యూస్) అక్టోబర్ 10 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యమైన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం విజయపురి కాలనీలో నివసించే బాపురెడ్డి పెద్ద కుమార్తె బి.కావ్య వయసు 21 సంవత్సరాలు గత రెండు నెలల నుండి మల్లాపూర్ లోని ఒక కంపెనీలో పనిచేస్తూ, 9.10.2025 నాడు ఉదయం ఎనిమిది గంటలకు ఇంట్లో డ్యూటీ కి అని చెప్పి కావ్య తిరిగి ఇంటికి రాలేదు, రాకపోయే సరికి బాబు రెడ్డి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగింది. ఇట్టి యువతి ఎవరికైనా కనిపించిన మేడిపల్లి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని సిఐ.ఆర్.గోవిందరెడ్డి తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన సర్వారం బిఆర్ఎస్ నాయకులు



హుజూర్ నగర్ అక్టోబర్ 11 ( వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం. సర్వారం గ్రామం బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి శనివారం మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు.పిఎసిఎస్ డైరెక్టర్ దొంతగాని ఎల్లయ్య గౌడ్ మత్స్యశాఖ డైరెక్టర్ సిద్ధం వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు. కోళ్ల వీరబాబు బుడిగ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్ నగర్ అక్టోబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కనకమ్మ కోదాడ హాస్పిటల్ లో గర్భసంచి ఆపరేషన్ కి ఏపాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలని డి ఎస్ ఆర్ ట్రస్ట్ ను సంప్రదించగా ట్రస్ట్ చైర్మన్ బాబురావు వెంటనే స్పందించి కస్తాల రామకృష్ణ కి ఫోన్ చేసి విషయం చెప్పటంతో కస్తాల రామకృష్ణ కోదాడ బ్లడ్ బ్యాంక్ వద్దకు వెళ్లి 4 వ సారి రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ రక్తం అవసరం వున్నా ప్రతి ఒక్కరికి డిఎస్ఆర్ ట్రస్ట్ అన్ని వేళలా అందుబాటులో ఉంటుంది అని , ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ అన్నారు.డిఎస్ఆర్ ట్రస్ట్ తరఫున రక్తదాత కస్తాల రామకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమం వీక్షించిన రైతులు




సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్-11 వాయిస్ టుడే: రైతు సోదర సోదరీమణులకు నలభై రెండు వేల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ పథకాలను రూపొందిస్తూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు రైతులతో కలిసి వీక్షించారు.అన్నదాతల గౌరవం, సమృద్ధి భారత్ నిర్మాణం కోసం పీఎం ధన్-ధాన్య యోజన, దళహన్ ఆత్మనిర్భర్ మిషన్, వ్యవసాయ అవసర సదుపాయాలు, పశు సంవర్ధక, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన పదకొండు వందలకు పైగా పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించి శిలాన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్. మనోహర్, డైరెక్టర్లు బొజ్జ మల్లయ్య, బావు రాజేందర్, అప్పాల తిరుమల, పాపని లక్ష్మినారాయణ, బండ శంకర్, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తోపాటు రైతులు పాల్గొన్నారు.

## 222 కిలోల గంజాయి స్వాధీనం

అశ్వారావుపేట: అశ్వారావుపేటలో రూ.1.11 కోట్ల విలువైన గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ నాగరాజు శనివారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎస్సై వి.రామ్మూర్తి, కొత్తగూడెం టాస్క్‌ఫోర్సు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా జంగారెడ్డిగూడెం వైపు నుంచి అశ్వారావుపేట వైపునకు వస్తున్న కారును స్థానిక పేపరు మిల్లు సమీపంలో ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్తుంటే వెంబడించి పట్టుకున్నారు. కారులో 222 కిలోల ఎండు గంజాయిని 111 ప్యాకెట్ల రూపంలో చేసి తరలిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన ఉంగరాల సరిన్‌కుమార్, బెల్లంపల్లికి చెందిన బాబర్‌ఖాన్‌లు పట్టుబడగా వీరికి పైలెట్‌గా ఇన్నోవా కారులో ఉన్న నలుగురు పరారయ్యారు. విశాఖపట్టణానికి చెందిన పంగి శ్రీను వద్ద రూ.4 లక్షలకు కొనుగోలు చేసి మహారాష్ట్ర, నాగపూర్‌కు చెందిన ఇంతియాజ్‌కు ఎక్కువ మొత్తంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. సరిన్‌కుమార్, బాబర్‌ఖాన్ అరెస్టు కాగా మిగతావారు పరారీలో ఉన్నారు. గంజాయి విలువ సుమారు రూ.1.11 కోట్లు ఉంటుందని తెలిపారు. ఎస్సై యయాతిరాజు, వి.రామ్మూర్తి, కానిస్టేబుల్ కృష్ణమూర్తి, సంతోష్, రమేశ్, హరిబాబు ఉన్నారు.